హనుమకొండలోని పద్మాక్షి గుండం వద్ద బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న యువతి

పూల వనం

- జిల్లాలో వైభవంగా సద్దుల బతుకమ్మ
- ఊరూరా ఆడబిడ్డల సంబురం
- చెరువులు, బతుకమ్మ ఘాట్లలో నిమజ్జనం
- గౌరమ్మా.. మళ్లీ రావమ్మా.. అంటూ వీడ్కోలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. పల్లె, పట్నం అనే లేకుండా ఆడబిడ్డలు సంతోషంగా ఆడేపాడారు. తీరొక్క పూలతో అందంగా పేర్లిన రంగురంగుల బతుకమ్మలతో సాయంత్రం వేళ వీధులు, ప్రధాన కూడళ్ల వద్ద అంతా కలిసి ఆటపాటలతో సందడే చేశారు. బీంతో దారులన్నీ పూదోటలుగా మారాయి. ముఖ్యంగా జిల్లాకేంద్రాల్లోని బతుకమ్మ పాయింట్‌లు పూలజాతరను తలపించాయి. హనుమకొండలోని పద్మాక్షి గుట్ట, మట్టుగుట్ట, వరంగల్‌లోని రంగలీలా మైదానం, చిన్నవడ్డేపల్లి, జనగామలోని బతుకమ్మ కుంట, భూపాలపల్లిలోని అంబేద్కర్ స్టేడియం, హనుమాన్ టెంపుల్, ములుగులోని తోపు కుంట మినీ ట్యాంక్‌బండ్, మహబూబాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియం, నిజాం చెరువు, బంధం చెరువు ప్రాంతాలన్నీ కిటకిటలాడాయి. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 22

బతుకమ్మను తీసుకొస్తున్న మహిళ

వాయినం తినిపిస్తున్న మహిళ

ఉర్సు రంగలీలా మైదానంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ములుగు జిల్లా వెంకటాపురంలో..

కొర్రూరు పెద్ద చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని శివునిపల్లిలో..

కొర్రూరు పెద్ద చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ములుగు మల్లంపల్లిలో బతుకమ్మలను ఆడుతున్న మహిళలు